

3లో

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి




మంగళవారం 16 డిసెంబర్ 2025 | పేజీలు : 10




2లో

# రెబల్స్‌లో గెలిచిన సర్పంచుల దారేటు?

గ్రామాల్లో ఒకే పార్టీ నుంచి చాలామంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ.

పార్టీ కార్యకర్తలతో గెలిచిన వాళ్లకే ప్రాధాన్యం. జగ్గారెడ్డి

రానున్న ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికలలో రెబెల్ అభ్యర్థులు ప్రతిపక్షమా? అనుకూలమా?



2లో

## డిసెంబర్ -17 న జరుగనున్న మూడవ విడత స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం..

ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టంగా చెక్ పోస్ట్ ల నిర్వహణ.. రూ: 11.68 లక్షల విలువగల 17.04 లీటర్ల అక్రమ మద్యం సీజ్, 148 కేసులు నమోదు.. 1160 - మంది పోలీసు అధికారులు, సిబ్బందితో మూడు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు..ఎన్నికల విధులకు హాజరవుతున్న సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ రావ్..

# డిసెంబర్ -17 న జరుగనున్న మూడవ విడత స్థానిక ఎన్నికలకు సర్వం సిద్దం..

**సంగారెడ్డి, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మూడవ విడత స్థానిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులకు హాజరువుతున్న సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ .



ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ.. జిల్లాలో నారాయణఖేడ్, కంగ్టీ, కల్హేర్, మనూర్, సిర్గాపూర్, నాగల్ గిద్ద, నిజాంపేట్, న్యాల్కల్ మొత్తం 8-మండలాలలో 234 గ్రామ పంచాయితీలకు గాను 27 -ఏకగ్రీవం కాగా, 207 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు అదనపు ఎస్పీ వివరించారు.

మూడవ విడత ఎన్నికలు జరగనున్న మండలాలలో గల సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, హిస్టరీ షీట్ గల 1583 - మందిని సత్ప్రవర్తన కోరుతూ.. ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎన్నికలు జరగనున్న మండలాలలో పోలింగ్ ముగియడానికి 44 గంటల ముందు నుండి అనగా 15-12-2025 సాయంత్రం 5 గంటల నుండి పోలింగ్ పూర్తయ్యేవరకు 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అవుతుందని, సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం పూర్తిగా నిషేదం అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి, మద్యం, డబ్బు పంపిణీ చేసినా, సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాద్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసి, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్స్ రమేష్, ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఆర్ఐ రామారావ్, ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు, సివిల్, ఆర్మ్డ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## ప్రజలు పోలీసులకు సహకరించాలి

## తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 15**

వెల్దుర్తి మండల కేంద్రంలో డిసెంబర్ 17న జరగబోయే మూడవ దశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని సూచించారు. ప్రతి అర్హత గల ఓటరు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.మద్యం సేవించి పోలింగ్ బూత్‌లకు రావడం కఠినంగా నిషేధమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా చేరకుండా, శాంతియుతంగా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు

# రెబల్స్ లో గెలిచిన సర్పంచుల దారేటు?

### గ్రామాల్లో ఒకే పార్టీ నుంచి చాలామంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ.

### పార్టీ కార్డ్వతో గెలిచిన వాళ్లకే ప్రాధాన్యం. జగ్గారెడ్డి

### రానున్న ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో రెబెల్ అభ్యర్థులు ప్రతిపక్షమా? అనుకూలమా?

**కొండాపూర్ ప్రజా జ్యోతి** పంచాయతీ ఎన్నికల్లో చాలా గ్రామాల్లో రెబల్స్ బెడద తలనొప్పిగా పరిణమిం చింది. పార్టీల నాయకులు ఏ అభ్యర్థికి మద్దతు పల కకుండా మౌనం వహిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగినా పార్టీల మద్దతు తోనే అభ్యర్థులు బరిలో నిలుస్తారు. కొన్ని పంచా యతీల్లో ఒకే పార్టీ నుంచి పోటాపోటీగా నామినే షన్లు వేసి విత్డ్రా బుజ్జగింపుల్లోనూ వినకుండా రంగంలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలో ఈ సమస్య నెలకొంది. అధికార పా ర్టీలో ఈ సమస్య మరీ అధికంగా మారింది. ఒక పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు చొప్పున రంగంలో నిలవడంతో పార్టీల ఆధినాయకులకు ఎవరికి మద్దతు పలకాలో చెప్పలేని సందిగ్ధత నెలకొంది.దీంతో తాము ఎవరి గురించి చెప్పమని, గెలిచి వచ్చిన వారి మెడలో దండ మూడు రోజుల క్రితం జరిగిన కాంగ్రెస్ సన్మాన సభలో టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి దండ వేశారు రిబుల్స్ అభ్యర్థులతో మాకు సంబంధం లేదని పార్టీ కండువాళ్ళతో గెలిచిన వాళ్లకి పాదయానం అని జగ్గారెడ్డి సమావేశంలో తెలిపారు రెబల్గా గెలిచిన సర్పంచులు ఏ పార్టీలో జాయిన్ అవుతారో తెలియని పరిస్థితిలో ఉంది రెబల్ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో నష్టం జరుగుతుందా లేదా లాభం జరుగుతుందో అని సమస్య గ్రామాలలో చర్చనీయంగా మారింది. ఇలా రెబల్స్ బెడద



ఉన్న గ్రామాలకు ప్రధాన నాయకులు ప్రచారానికి వెళ్లడం లేదు.

**రెబల్స్తో ఫలితాలు తారుమారు!**

రెబల్స్ పోటీలో ఉన్న పంచాయతీల్లో గెలుపు, ఓట ములపై ప్రభావం చూపనుందని అభ్యర్థుల్లో ఆం దోళన నెలకొంది. నారాయణఖేడ్ నియోజకర్గం లోని ఓ మండలంలో మొదటి విడతలో జరిగిన ఎన్నికల్లో ఓ పంచాయతీలో ఒకే పార్టీ నుంచి ముగ్గురు రంగంలో నిలవడంతో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి తక్కువ ఓట్లతో గెలుపొందారు. సమీప అభ్యర్థి రాత్రికి రాత్రి భారీగా వ్యయం చేసినా ఫలితం శూన్యం అయ్యింది. ఈ పంచాయతీలో మెజార్టీ వార్డు స్థానాలు ఒక పార్టీ గెలుచుకోగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి సర్పంచ్ స్థానాన్ని దక్కించు కున్నాడు. ఈ ఫలితం దృష్ట్యా రెబల్స్ బరిలో ఉన్న ఇతర పంచాయతీల్లోని అభ్యర్థుల్లో గుబులు నెలకొంది.

**గోప్యతపై ఆందోళన**

బీఆర్ఎస్, కాంగ్రెస్, రెబల్స్ మధ్య గట్టి పోటీ ఉన్న తరుణంలో ప్రధానంగా అభ్యర్థులు గోప్యత, మద్దతు విషయంలో ఆందోళనకు గురవుతున్నారు. కొందరు నేతలు పార్టీలో ఉన్నా సైలెంట్గా ఉండడం కూడా ఆందోళనకు దారి తీస్తుంది.



## మెదక్ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ చిన్న సాయిలు

### 888 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు

**హవేలీ ఘనపూర్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 15:** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో బూరుగుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ వి చిన్న సాయిలు అన్నారు. బూరుగుపల్లి సర్పంచ్ పి.చిన్న సాయిలు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 888 మెజార్టీతో గెలుపొందారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న సాయిలు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో బూరుగుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.జిల్లాలోనే బూరుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, బాలకిషన్ రావ్, చిట్యాల శ్రీనివాస్, వెంకట్ రాములు, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, నర్సింలు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు కౌలు రైతు మృతి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** విషపూరితమైన పాము కాటుకు గురైన కౌలు రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. మండలంలోని జక్కపల్లి గ్రామానికి చెందిన సంగాయిపేట రమేష్ (38) రుస్తుంపేట మల్లమ్మకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తుంటాడు. కాగా గత నెల 25 తేదీన రమేష్ వ్యవసాయ క్షేత్రానికి బీరకాయలు తెంపుకొస్తానని వెళ్ళాడు. పొలంలో పనిచేస్తుండగా గుర్తు తెలియని విషపూరితమైన పాము కుడికాలు పై కాటు వేసింది. కొద్దిసేపటికి నురగలు కక్కుతూ పడి ఉండటానికి గమనించిన ఇతరులు వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి, మెరుగైన వైద్యం కోసం నారాయణ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. 20 రోజులపాటు చికిత్స పొందుతూ ఆదివారం రమేష్ మృతి చెందాడు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు ఎస్సై రంజిత్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

### కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యం

### పైతర, రంగంపేట ప్రచారం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**మెదక్, కౌల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 15:** కూల్చారం మండలం పైతర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ విజ్ఞప్తి చేశారు.రంగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిత క్రిష్ణ కి మద్దతుగా ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి అశోక్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నర్సాపూర్ మండలం ముసాపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి డప్పు లక్ష్మి నర్సింలు కి మద్దతుగా ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నర్సాపూర్ మండలం నాగుల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి శివ కుమార్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి



చేశారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఫ్రీ కరెంట్, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ధాన్యానికి మద్దతు ధర, బోనస్ మరియు వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవు తుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగా లంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, సాయి శరణ్ గౌడ్, రవి యాదవ్, మోహన్ దాస్ గౌడ్,రమేష్, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొనారు.

# ఆశీర్వదించండి మీ సేవకుడిలా పని చేస్తా

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.

### చివరి రోజు భారీ ర్యాలీతో ప్రచారం....

### బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కరంట్ రాజగౌడ్.

కౌల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 15: గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి సహకారంతో కౌల్చారం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కౌల్చారం బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్, మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన కౌల్చారంలో సోమవారం నాడు చివరి రోజు ప్రచారంలో భాగంగా గ్రామ పురవీధుల గుండా భారీ ర్యాలీగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ మీ సేవకుడిలా పని చేస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ గతంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరఫున మరోసారి అవకాశం ఇచ్చినందున ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కౌల్చారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చివరి రోజు ప్రచారంలో వార్డు సభ్యుల



అభ్యర్థులు ఎర్రోళ్ల సంపూర్ణ శ్రీనివాస్, కోరంపల్లి గోపి, ఎండుగుల కృష్ణ, మంగలి సిద్ధు,పాలాట జయశ్రీ దుర్గాప్రసాద్ గౌడ్, చింతల లక్ష్మి కృష్ణ, సాతెల్లి షేకులు, నేరళ్ల సత్యనారాయణ ,వనమాల రాణి శ్రీధర్,నీరుడి శివయ్య, వల్లె కిరణ్, గడ్డం హేమలత యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోళ్ల చెన్నయ్య, చౌరీ గారి చిన్న రాములు, చౌరీ గారి భాస్కర్, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, అర్కెల నాగయ్య, గ్యాస్ కృష్ణ, నేరెళ్ల చంటయ్య, ఆశన్న గారి ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ మనోహర్, సారా సుదర్శన్, పట్లూరి నర్సింలు, గుండు లక్ష్మి నారాయణ, ముత్యం అనిల్, చాకలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ర్యాండమైజేషన్ ద్వారా మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు

**సంగారెడ్డి, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి: -** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు.అదేవిధంగా మైక్రో అబ్జర్వర్ల సుర్యాండమేషన్ ద్వారా కేటాయించారు.ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉధృత పోరాటాలు...

### సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి...

### లేబర్ కోడ్స్ తో కార్మికులకు బానిస రోజులు...

### సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్



**నారాయణఖేడ్ డిసెంబర్ 15( ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉధృత పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో కార్మికుల స్థితిగతులు బానిసలుగా మార్చడానికి కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని వీటిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందనినల్లవల్లి రమేష్ తెలిపారు. సోమవారం సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఆటో మరియు మున్సిపల్ వద్ద జెండా ఆవిష్కరణలు చేయడం జరిగిందన్నారు.సందర్భంగా రమేష్ నల్లవల్లి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను పూర్వపు బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని వీటిని కార్మికుల ప్రజలు వ్యతిరేకించితిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ నగరంలో జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా వచ్చే ప్రతినిధులు, నాయకులు రాబోయే మూడు సంవత్సరాలకు పోరాట కార్యక్రమాన్ని నిర్దేశించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు మాణిక్యం, నవీన్, నర్సింలు, విఠల్ రావు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు శకుంతల, సిద్దమ్మ, బేబీ, నర్సమ్మ, సాయమ్మ, రాజు, యేసు, రాజు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెల్గిరా గ్రామ అభివృద్ధి దుర్గన్న తోనే సాధ్యం ఆశీర్వదించి గెలిపించండి

# గ్రామ దిశ దశ మార్పు గుబ్బప్ప మచ్చేందర్

**నారాయణఖేడ్ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి)** సెల్గిరా గ్రామ అభివృద్ధి స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి దుర్గన్న తోనే సాధ్యం అని అయనకు ఆశీర్వదించి గెలిపించండి గ్రామ దిశ దశ మార్పుకు ఆయన సేవ ఎంతో అవసరమని జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ గుబ్బప్ప మచ్చేందర్ తెలిపారు. మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సోమవారం మనూర్ మండలం లోని సెల్గిరా గ్రామంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ గుబ్బప్ప మచ్చేందర్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో గుబ్బప్ప మచ్చేందర్ మాట్లాడుతూ...,... సెల్గిరా ప్రజలు మంచితనానికి మారుపేరు, అభివృద్ధికి చిరునామా, సేవలో ఆదర్శం, ప్రజల మనిషి, నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషిచేసే స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి దుర్గన్నను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మళ్లీ ఒక్క అవకాశం ఇవ్వాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతా దని సెల్గిరా ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుర్గన్నను గెలిపించాలన్నారు. మీ ఓటు గ్రామ అభివృద్ధికి మేలు జరిగే విధంగా ఉండాలని ఆయనకు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతారన్నారు. గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రలోభాలకు లొంగకుండా గ్రామ భవిష్యత్తు కోసం ఆయనకు సర్పంచ్ గ ఎన్నుకోవాలన్నారు.

-డబ్బుకి కాదు-అభివృద్ధి చేసే వారికే ఓటు వెయ్యాలని సెల్గిరా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. సెల్గిర గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో, ఆలోచనతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామ పెద్దలకు, సామాజిక కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేసే హామీలు ఎన్నికల అనంతరం అమలు కావడం చాలా అరుదుగా ఉంటుందని వారు తెలిపారు.

ప్రజలు డబ్బులు, మద్యానికి లేదా ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేయాలని సూచించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు సంపాదించే అభ్యర్థిని కాకుండా, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సేవ చేసే నిజమైన ప్రజాసేవకుడిని ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే ప్రజలు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా గ్రామ అభివృద్ధికి పునాది అని గుర్తుచేశారు.

ఈ ఎన్నికల్లో సెల్గిర గ్రామ ప్రజలు సమిష్టిగా చైతన్యంతో వ్యవహరించి, గ్రామానికి మంచి భవిష్యత్తు అందించే ఉద్దేశం ఉన్న సర్గన్న ను సర్పంచ్ గ ఎన్నుకోవాలని తెలిపారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసిదుర్గాన్నాను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, నారాయణఖేడ్ మున్సిపల్ 8త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు





తుకారాం,4త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,బీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం, పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, యువకులు, గ్రామాల ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



## రంగంపేట లో ఇరువర్గాల ఘర్షణ

## ఎమ్మెల్యే కాన్వాయ్ ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## గన్ మెన్ తోయడం వల్ల గొడవ

## కాంగ్రెస్ అభ్యర్థి గొండ అనిత

## సముదాయించిన పోలీసులు

**కొల్చారం (ప్రజాజ్యోతి)** మూడవ విడత గ్రామపంచా యతీ ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పాటలతో బతుకమ్మ ఆడుతూ ఉండగా రంగంపేట లో ఎన్నికల ప్రచారం కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాన్వాయ్ వచ్చింది. ఎమ్మెల్యే కాన్వాయ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డు పడడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కారు నుండి దిగి నడుచుకుంటూ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం కోసం రంగంపేట కింది బజార్ వైపు వెళ్లారు. అయినప్పటికీ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. సమయానికి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ స్పందించి ఇరు వర్గాలను తన సిబ్బందితో కలిసి నెట్టివేసి శాంతింపజేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

## సునీతా లక్ష్మా రెడ్డి గన్మెన్లు కాంగ్రెస్ కార్యకర్తలను నెట్టివేయడం వల్లే గొడవ

**కాంగ్రెస్ అభ్యర్థి గొండ అనిత**

**గొడవకు కారణం ఎమ్మెల్యే అనుచరులే.**



రంగంపేటలో ఉద్రిక్తత కు కారణం ఎమ్మెల్యే అనుచెరులే అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రంగంపేట సర్పంచ్ అభ్యర్థి గొండ అనిత, మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ లు ఆరోపించారు. గ్రామపంచాయతీ ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆటపాటలతో పక్కన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా సునీతా లక్ష్మా రెడ్డి కాన్వాయ్ వెళ్లేందుకు పక్కన రోడ్డు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే అనుచరులు, ఎమ్మెల్యే గన్మెన్ లు, లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మహిళలను నెట్టివేయడంతో గొడవ జరిగిందన్నారు. గొడవకు ఎమ్మెల్యే గన్మెన్లు ఆమె అనుచరులే కారణమని వారు ఆరోపించారు.

# మీ ఓటు గ్రామ అభివృద్ధికి ఆయుధం?

## అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేసి చూపుతా

## గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న జానీ



నారాయణఖేడ్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) ర్యకాల ప్రజల ఓటు గ్రామ అభివృద్ధికి ఆయుధం అయ్యేలా నాకు ఒక్కఅవకాశం ఇవ్వాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతా నాని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జానీ తెలిపారు. మీ ఓటు గ్రామ అభివృద్ధికి ఆయుధం అని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతా నన్నారు. గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని-ప్రలోభాలకు లొంగకుండా గ్రామ భవిష్యత్తు కోసం నన్ను సర్పంచ్ గ ఎన్నుకోవాలన్నారు. డబ్బుకి కాదు-అభివృద్ధి చేసే వారికే ఓటు వెయ్యాలని ర్యాకల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ర్యాకల్ గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో, ఆలోచనతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామ పెద్దలకు, సామాజిక కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేసే హామీలు ఎన్నికల అనంతరం అమలు కావడం చాలా అరుదుగా ఉంటుందని వారు తెలిపారు.ప్రజలు డబ్బులు, మద్యానికి లేదా ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేయాలని సూచించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు సంపాదించే అభ్యర్థిని కాకుండా, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సేవ చేసే నిజమైన ప్రజాసేవకుడిని ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే ప్రజలు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాకుండా గ్రామ అభివృద్ధికి పునాది అని గుర్తుచేశారు.

ఈ ఎన్నికల్లో ర్యాకల్ గ్రామ ప్రజలు సమిష్టిగా చైతన్యంతో వ్యవహరించి, గ్రామానికి మంచి భవిష్యత్తు అందించే ఉద్దేశం ఉన్న నన్ను సర్పంచ్ గ ఎన్నుకోవాలని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి బృందం గడపగడపకు తిరుగుతూ ఉంగురం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆరో వార్డ్ బరిలో బీసీ ముద్దుబిడ్డ టైగర్ నరేందర్ గౌడ్

**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 15**



వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆరో వార్డ్ మెంబర్ ఎన్నికల బరిలో బీసీ ముద్దుబిడ్డగా గుర్తింపు పొందిన నాలాచెరువు నరేందర్ గౌడ్ ప్రజాసేవనే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఓడినా-గెలిచినా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీ కేంద్రంగా జంతర్మంతర్ వద్ద నిర్వహించిన కాంగ్రెస్ మహాసభలో పాల్గొని బీసీల సమస్యలపై తన గళాన్ని వినిపించిన నరేందర్ గౌడ్, బీసీ హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామంలో ఎదురయ్యే ప్రతి సమస్యను మంత్రుల దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగల సత్తా తనకుందని ఆయన తెలిపారు.ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతతో హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో పొందుతున్న సుమారు లక్షల రూపాయల వేతనాన్ని సైతం వదిలిపెట్టి, సొంత ఊరికి సేవ చేయాలనే లక్ష్యంతో గ్రామానికి వచ్చినట్లు పేర్కొన్నారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని నరేందర్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరో వార్డ్ అభివృద్ధికి తనను ఆశీర్వదించాలని, గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు